RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం । 16 । ఆగస్టు । 2026

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన కాపు కృష్ణ

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)



కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఎందరో మహనీయుల త్యాగాలను మర్చిపోరాదన్నారు. కాగా భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందిస్తూ అసమానతలు లేని శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశ నిర్మాణమే ఆ సమరయోధుల త్యాగాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పౌరులం దరికీ సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో 80వ స్వాతంత్ర్య దినోత్స వం జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంగా... నవ భారత నిర్మాణం కోసం ప్రతి పౌరుడు కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.దేశ పురోగతిలో సింగరేణి ఉద్యోగుల కృషి ఎంతో ఉన్నదని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్ ప్రసాద్ ఎంటెక్ మహేందర్ ఏరియా కమిటీ నాయకులు విద్యాసాగర్, రాజకుమార్, రాములు సూరిబాబు, అమర్, బాబు జాన్, పాషా,పిట్ కార్యదర్శులు వెంకటేశ్వర్లు రాంబాబు రాజేష్ దేవ సింగ్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కోర్ట్ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)



కోర్టు ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.ప్రేమలత శనివారం పోలీసుల వందనాన్ని స్వీకరించిన అనంతరం జాతీయ పతకాన్ని ఎగురవేసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. నేను అనే భావన నుండి మనం అనే భావనతో ఉంటే మనలో అసమానతలు ఉండవన్నారు. స్వాతంత సాధనకు అమరుల త్యాగాలను యువత స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవాన్ని పురసష్కరించుకొని న్యాయవాదులకు, న్యాయశాఖాధికారులకు, సిబ్బంది కి నిర్వహించిన వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహు మతులు అందచేశారు.. ఈ కార్యక్రమంలో నాయ మూర్తులు రాజేందర్, కవిత కర్నాటి, పూజిత, రవి కుమార్ , జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముదల్కర్, ప్రధాన కార్యదర్శి మహేష్ గడిపెల్లి, కార్యవర్గ సభ్యులు గడదాసు నాగరాజు, బానోత్ దేవదాస్, ఉమా, దొడ్డ ప్రసాద్, సంధ్యారాణి, సీనియర్,జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..

డాక్టర్ జి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్సుల పంపిణీ



సుజాతనగర్ ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

డాక్టర్ జి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని 3 ప్రాంతాల్లో ఫ్రీజర్ బాక్సులను పంపిణీ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం, పాల్వంచ మండలం కోడిపుంజులవాగు గ్రామ పంచాయతీలతో పాటు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఆర్సీఎం చర్చికి ఒక్కొక్క ఫ్రీజర్ బాక్సు అందజేశారు. దూర ప్రాంతాల నుంచి బంధువులు వచ్చే వరకు మృతదేహాలను భద్రపరిచేందుకు ప్రజలు వీటిని ఉచితంగా వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 6 ఏళ్లుగా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉపాధి, వైద్య సేవలు అందిస్తున్నామని, త్వరలో నియోజకవర్గంలో మొబైల్ వైద్య సేవలను ప్రారంభించి ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీలకు వైద్య సహాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాము యాదవ్, మిర్యాల రామకృష్ణ, నరేష్, శ్యామ్, జోగారావు, ట్రస్ట్ మేనేజర్ అంజి, సర్పంచ్‌లు కిన్నెర వెంకన్న, మహేశ్వరి, ఫాదర్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

ఆర్యవైశ్య మహాస అధ్యక్షులు కొదుమూరి సురేష్ బాబు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఎంజీ రోడ్లోగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు ప్రముఖులు అందరూ కలిసి కార్యక్రమం నిర్వర్తించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల గౌరవ అధ్యక్షులు వారణాసి సురేష్, అధ్యక్షులు జివిఆర్,కూర ప్రసాద్ వల్లాల రమణ,కొయ్యడ నగేష్, వేమిశెట్టి శ్రీనివాస్, వందనపు నాగేశ్వరరావు, జీ.చిన్ని. దొంతుల రాజేశ్వరరావు, మహంకాళి నాగభూషణం, తల్లాడ ఉపేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సింగరేణిలో మారు పేర్లు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పరిష్కరించాలి

ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బాధితులకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు

శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)



సింగరేణి సంస్థలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలు పరిష్కరించాలని బాధితులు కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన శిబిరాన్ని శనివారం టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడారు.కొన్నేళ్ళ కిందట మారుపేర్లతో సింగరేణి సంస్థలో కొందరు ఉద్యోగాల్లో చేరారని చెప్పారు. మారుపేర్ల కారణంగా ఉన్నత చదువులు చదివిన అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 15వేల కారుణ్య నియామకాలు ఇచ్చారని గుర్తు చేశారు.3200 పెండింగ్ ఉద్యోగాలను భర్తీ చేశారని తెలిపారు. దాదాపు 5500 ఎక్స్గ్రేషియా ఉద్యోగాలు కల్పించారని అన్నారు.భూపాలపల్లి లో రేవంత్ రెడ్డి మీటింగ్లో సింగరేణి ప్రాంతం ఎమ్మెల్యే లను గెలిపించండి రెండు నెలల్లోనే మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని, అలాగే యూనియన్ ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ అనేక హామీలు ఇచ్చి నేటికీ పరిష్కరించలేని దృష్టితో ఏర్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు అవుతున్న సింగరేణి సంస్థలో ఉన్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. మారుపేరుల సమస్యతో సహా అన్ని హామీలు మరచి పోయారని విమర్శించారు. సమస్యల ను పరిష్కరించక పొగ కొత్త సమస్యలను తెరమీదికి తీసుకువచ్చి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఆప్షెంటీజం చేసిన వారిని ఏ ఒక్క సింగరేణి కార్మికుడిని డిస్మిస్ చేయలేదని, గతంలో డిస్మిస్ అయిన వారికి దాదాపు 800మందికి ఉద్యోగం కల్పించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వాన్నిదని ప్రశంసించారు. సింగరేణి సంస్థలో మారు పేర్లు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, రాష్ట్ర నాయకులు హరి సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, వగ్గెల పూజ, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్స్ తుమ్మ శ్రీనివాస్ గడప రాజయ్య నాయకులు కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, ఎంటెక్ మహేందర్, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు రాజేష్, రాములు, భాష ఆమరణ నిరాహార దీక్షచేస్తున్న మారుపేర్ల అధ్యక్షుడు లక్క శ్రావణ్ గౌడ్, దన్నాడ రాజు, ఒంప్రకాశ్, షేక్ బాబర్, పిట్టల అనిల్, సాయి కిరణ్, అశోక్, కొల్లిపాక అన్వేష్, టీబీజీకేఎస్ నాయకులు పొల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో సమానత్వం కోసం పోరాడాలి: తమ్మినేని వీరభద్రం

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):



స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడుతూ ఆర్థిక, సామాజిక వివక్షతలు లేని సమాజాన్ని నిర్మించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని మంచికంటి భవన్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం హామీ ఇచ్చిన ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ కే బ్రహ్మచారి లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ ఎలమంచిలి వంశీ భూక్య రమేష్ కొండబోయిన వెంకటేశ్వర్లు తులసిరామ్ సత్య నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటిగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీ.హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రసంగించారు. అనంతరం ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటిరయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రుద్రంపూర్లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైనఏరియాజనరల్ మేనేజర్ సీ.హెచ్. వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్ అండ్ పి సి సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన కవాతును ముఖ్య అతిథి సీ.హెచ్. వెంకటరమణ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏరియా జీఎం సీ.హెచ్. వెంకటరమణ మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. సంస్థను మరింత అభివృద్ధి పథం లో నడిపించేందుకు ఉద్యోగులు భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం కొత్తగూడెం ఏరియాలోని వివిధ గనుల్లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన ఎస్ అండ్ పిసి సిబ్బందికి కామెండేషన్ సర్టిఫికెట్లు/ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. తదుపరి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా అలరించాయి. చివరగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగస్వాములైన సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, ఎస్ అండ్ పిసి సిబ్బంది, విద్యార్థులకు మెమెంటోలు అందుకే వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం సిహెచ్ వెంకటరమణ తో పాటు ఎస్వో టు జీఎం గోవిందరావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటిఫయూసి బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ అభిలాష్, డీజీఎం ఈ అండ్ ఎం క్రిస్టోఫర్, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియూసి ఫిట్ సెక్రెటరీ సిహెచ్. సాగర్, ఏఐటికయూసి ఫిట్ సెక్రెటరీ కే.సౌజన్య, ఇతర విభాగ ఆధికారులు, ఉద్యోగులు, మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాన్ని స్మరించుకోవాలి

ఎంతోమంది త్యాగాల ఫలితమే నేటి దేశ స్వాతంత్రం

ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దారా రమేష్

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు దారా రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహనీయుల త్యాగాన్ని స్మరించుకోవాలన్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛాయుత దేశ స్వాతంత్రానికి ఫలితం అన్నారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీ లాంటి ఎంతో మంది తమ జీవితాల్లో త్యాగం చేసి ఆంగ్లేయులతో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర పోరాటంలో తన తండ్రి దారా రామనరసింహం పాల్గొని తన వంతు కృషి చేసి స్వాతంత్ర సమరయోధుగా నిలిచారన్నారు. ఆయన కొడుకుగా ఉన్నందుకు గర్వపడుతున్నానని తెలిపారు. మహనీయుల త్యాగాలు ఈ దేశ గడ్డపై పుట్టిన ప్రతి ఒక్కరూ స్పందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ కమిటీ వైస్ చైర్మన్లు వేముల లక్ష్మణరావు, చిట్టూర్ కిషోర్, స్టేట్ వాణిక్య విభాగ్ వైస్ చైర్మన్ వందనపు శ్రీధర్, స్టేట్ యువజన ఉపాధ్యక్షులు దారా ధీరజ్, రాష్ట్ర సంక్షేమ కమిటీ వైస్ చైర్మన్ తమ్మిశెట్టి రమేష్ , స్టేట్ వాణిక్య విభాగ్ వైస్ చైర్మన్ కూరా శ్రీధర్ ,లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు డైమండ్, చుంచుపల్లి మండల అధ్యక్షులు గర్ని వెంకటేశ్వర్లు, పసుమర్తి అనంతరం, దాచేపల్లి పిచ్చయ్య, వేమిశెట్టి శ్రీనివాస్, కొయ్యాడ నగేష్, తమ్మిశెట్టి అశోక్, వెచ్చ శ్రీరాములు, వంకాయల అనంత సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా అధ్యక్షులు చాపల మడుగుకు ఘన సన్మానం



చుంచుపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

చుంచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు చాపల మడుగు రాకేష్ బాబును ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షులు జి.వి.కె. మనోహర్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి జటోత్ వెంకన్న నాయక్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు పోసగంటి రాజు, కోల హరీష్ , ఓబీసీ నాయకులు బడే రమేష్, రతన్ లాల్ పాసి బుర్ర సతీష్ ఓర్సు పెద్దిరాజు ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు చంటి, మహంకాళి శంకర్, నల్లగట్ల తిరుపతయ్య, జెర్రిపోతుల సాత్విక్, ప్రణిత్, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్ మరియు మండల కమిటీ సభ్యులందరికీ చాపల మడుగు రాకేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

త్యాగధనుల ఆశయాలను అనుసరించాలి : కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి భారతీయుడు అనుసరించాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. నటరాజ్ సెంటర్, గడియకట్ట, పాత పాల్వంచ, బొడ్రాయి సెంటర్, జెండాల బజార్, రామానందతీర్థ కాలనీ, పాలకొయ్య తండాలో కొత్వాల జెండా ఆవిష్కరించారు. పాత పాల్వంచ 46వ డివిజన్లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కొత్వాల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ బుడగం రామ్మోహన్ రావు, హమాలీ సంఘం నాయకులు మీసా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మెప్మా కార్యాలయంలో సేఫ్టీ క్లినిక్

హాజరైన కార్పొరేటర్ సాహేరా బేగం



కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మెప్మా కార్యాలయంలో సేఫ్టీ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 57వ డివిజన్ కార్పొరేటర్ సాహేరా బేగం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్యశీల్ ఏజెన్సీ మేనేజర్, డెలివరీ బాయ్స్, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని జాతీయ పండుగనుఘనంగా జరుపుకున్నారు.

17వ డివిజన్లో జాతీయ జెండాను ఎగురువేసిన నాగ సీతారాములు

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 17వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు దాట్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమన్నారు. మహాత్మా గాంధీ, నేతాజీ, భగత్ సింగ్ లాంటి ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సిబ్బంది ప్రజాసేవకు అంకితభావంతో ఉండాలని, యువత విద్య, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
ఆదివారం । 16 । ఆగస్టు । 2026

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజుజిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ శాంతిభద్రతలను పరిరక్షించడంతో పాటు నేరాల నియంత్రణ, నివారణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో 80 సెంటర్లలో జాతీయ జెండాల ఆవిష్కరణ



పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన డిసిసి అధ్యక్షులు తోటా దేవి ప్రసన్న

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 80 సెంటర్స్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల పట్టణ నాయకులు జాతీయ పతాకాలు ఎగరవేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు దేవి ప్రసన్న మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ తో పాటు మెయిన్ హాస్పిటల్ సెంటర్,, సూపర్ బజార్ సెంటర్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, పాల్వంచ శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్, పాల కొయ్య తండా, జయమ్మ కాలనీ, వనమా కాలనీ, తదితర సెంటర్స్ లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ.. దేశ స్వతంత్ర సాధన కోసం కాంగ్రెస్ పార్టీ అనేక చారిత్రక పోరాటాలతో పాటు త్యాగాలు చేయడం జరిగిందని కొని ఆడారు. నేటి బిజెపి పాలకులు దేశాన్ని మతాల పేరుతో వర్గాలు పేరుతో ముక్కలు చేసి విచ్ఛర్నం చేయాలని చూస్తున్నారని, వారి ఆటలు కాంగ్రెస్ పార్టీ యావత్ జాతి ప్రజలు జరగనీయరని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి, సొసైటీ చైర్మన్లు కొత్వాల శ్రీనివాసరావు, మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు మంద హనుమంతు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం.పెద్దబాబు రాజేంద్రప్రసాద్, నాగార్జున, జిల్లా కార్యదర్శి నూకల రంగారావు,మండల పట్టణ అధ్యక్షులు పరమేష్ యాదవ్ నర్రా అజయ్ కుమార్, భువన సుందర్ రెడ్డి, జేమ్స్ సునీల్, దేవరగట్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం: సొసైటీ అధ్యక్షులు కొత్వాల



పాల్వంచ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట కొత్వాల పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టిందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రెండు విడతలుగా 12 వేల రూల ఆర్థిక సాయం, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూల బోనస్, రైతు భరోసా, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు చేపడుతున్నారన్నారు. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్మోహన్ రావు, కసగాల నారాయణరావు చౌగాని పాపారావు, భూక్యా కిషన్ మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం కొత్తగూడెం ఏరియాలోని వి.కె కోల్ మైన్స్, ఏజెంట్ ఆఫీస్, ఏరియా వర్క్ షాప్, రుద్రంపూర్ నాలేరియా, గౌతమ్ పూర్ కాలనీలు, 4 ఇంక్లైన్ తోపాటు పలు ప్రాంతాల్లో ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిఎం ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణలో పాల్గొని, జయశంకర్ గ్రౌండ్‌లో జరిగిన ఉత్తమ ఉద్యోగుల సన్మానం, స్కూల్ పిల్లల సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎండి రజాక్ మాట్లాడుతూ ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ డా: బి జనక్ ప్రసాద్ నేతృత్వంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి యూనియన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సింగరేణికి రావాల్సిన తాడిచర్ల కోల్ బ్లాక్, మణుగూరు డిప్ సైడు బ్లాక్‌ల కోసం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఢిల్లీ జాతీయ నాయకులతో జనక్ ప్రసాద్ చర్చించి సాధించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్, బ్రాంచ్ కమిటీ నాయకులు ఎం. కొమరయ్య, పోశం శ్రీనివాస్, విప్లవ్ కుమార్, ఫిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, అసిస్టెంట్ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జానీ పాషా, కొలిపాక సత్యనారాయణ, ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అలియాస్ పేర్ల కార్మికులకు న్యాయం చేయాలి ఎమ్మెల్యే : కూనంనేని



వారసత్వ ఉద్యోగాలు కల్పించాలి విజిలెన్స్ వేధింపులు ఆపాలి

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

సింగరేణిలో అలియాస్ పేర్లతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారి పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని సింగరేణి గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట అలియాస్ పేర్ల బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించి ఆయన సంఘీభావం తెలిపారు. గతంలో అవగాహన లోపంతో కార్మికుల పేర్లు, ఇంటిపేర్లు తప్పుగా నమోదయ్యాయని, వాటిని కారణంగా చూపి విజిలెన్స్ వేధింపులకు గురిచేయడం సరికాదన్నారు.అసలు పేర్లతో ధ్రువపత్రాలు ఉన్నప్పటికీ వారి వారసులకు ఉద్యోగాలు నిరాకరించడం అన్యాయమని పేర్కొన్నారు. సంస్థలో సుమారు 420 మంది కార్మికులు ఈ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని కూనంనేని హామీ ఇచ్చారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, కె రత్నకుమారి, యాండ్ర మహేష్, నాయకులు ఎండి యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు మునిగడప పద్మ, బండి నర్సింహా, పి ధనలక్ష్మి, పడాల ఆకాంక్ష, మంద నాగలక్ష్మి, పట్టణ నాయకులు కె ధర్మరాజు, జలీల్, షహీన్, కైసర్, నాగరాజు, అస్మత్, భవాని తదితరులు ఉన్నారు.

కొత్తగూడెంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

పలు ప్రాంతాల్లో మువ్వన్నెల జెండా ఆవిష్కరించిన కోనేరు చిన్ని



కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. కూలీలైన్, సూపర్ బజార్ ఆటో స్టాండ్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ తదితర పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ రావి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

- అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు





కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

సింగరేణి ప్రధాన కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సింగరేణి ఉద్యోగులు, కార్మికులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సింగరేణి పాఠశాలల విద్యార్థులు, ఉత్తమ స్కౌట్స్, గైడ్స్‌కు బహుమతులు అందజేశారు. సింగరేణి మెరిట్ స్కాలర్‌షిప్ పొంది ఎన్ఐటీ వరంగల్‌లో కెమికల్ ఇంజనీరింగ్, ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎం.టెక్ పూర్తి చేసి, ప్రస్తుతం బెంగళూరు ఐఐఎంలో పీహెచ్‌డీ చేస్తున్న సింగరేణి ఉద్యోగి కుమారుడు కంచర్ల ప్రణవ్‌ను ప్రత్యేకంగా సత్కరించారు.ప్రాజెక్ట్ ప్లానింగ్ కార్యాలయంలో డైరెక్టర్ (పి&పి) కె. వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్పొరేట్ ఏరియాలోని అన్ని విభాగాలు, సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోనూ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరక్టర్(ఈఅండ్ ఎం) ఎం.తిరుమల రావుతో పాటు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిఅండ్ పి) కె.వేంకటేశ్వర్లు, సింగరేణి డైరక్టర్ (పా) శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, , వెల్ఫేర్ సిబ్బంది, ఎస్&పిసి సిబ్బంది, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వనమా కాలనీలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న

పాల్వంచ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)



దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్వంచ పట్టణ 7వ డివిజన్ వనమా కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చల్లగుండ్ల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోటా దేవి ప్రసన్న ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కల్పించిన హక్కులను బాధ్యతాయుతంగా వినియోగించుకుంటూ దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

54వ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్‌లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సఫాయిబస్తీ కమిటీ హాల్ వద్ద ఉన్న జాతీయ జెండా ఆవరణలో ఘనంగా నిర్వహించారు.విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు బలువూరి సుందరి దేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అనేకమంది జాతీయ నాయకులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. 1947 ఆగస్టు 15న ఢిల్లీ ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసి దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్, లాలా లజపతిరాయ్ వంటి నాయకుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు శంషుద్దీన్, అబ్దుల్ సలాం, హఫీజుద్దీన్, అంతడుపుల కృష్ణ, మూర్తి, బలువూరి ఏసుపాదం, కళ్యాణి, లక్ష్మణ్, ఎజాజ్ అహ్మద్, పిళ్లా నాగనాథ్, కోట మధు, అప్పలరమ, ఇర్ఫాన్ అలీ, జహీర్, మహ్మద్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

బూర్గంపాడు, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని తాసిల్దార్ కార్యాలయంలో బూర్గంపహాడ్ మండల ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన దేశ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, పాలక మండలి సభ్యులు పలువురు అధికారులు వారి సిబ్బంది, న్యూ సెంచరీ కాన్వెంట్ విద్యార్థులు ఆ సంస్థ కరస్పాండెంట్ ఆశిక్ (బైక్) వారి అధ్యాపక బృందం,పలువురు నాయకులు,మండల నాయకులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేట్ల చేతుల్లో బందీ అవుతున్న దేశం పేదలకు అందని స్వాతంత్ర్య ఫలాలు: కూనంనేని

కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):



దేశం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీ అవుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని 102 కేంద్రాల్లో నిర్వహించిన జెండావిష్కరణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా పేదలకు పూర్తి స్థాయిలో ఫలాలు అందలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని విమర్శించారు. దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ల చేతుల్లో కేంద్రీకృతం కావడం దుర్మార్గమన్నారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వాన్ని కాపాడుకోవడంతో పాటు అమరవీరుల ఆశయాల సాధనకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్, కె రత్నకుమారి, యాండ్ర మహేష్, నాయకులు ఎండి యూసుఫ్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు మునిగడప పద్మ, బండి నర్సింహా, పి ధనలక్ష్మి, పడాల ఆకాంక్ష, నామా కీర్తి, మంద నాగలక్ష్మి, పట్టణ నాయకులు కె ధర్మరాజు, జలీల్, షహీన్, కైసర్, నాగరాజు, అస్మత్, భవాని తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం । 16 । ఆగస్టు । 2026

బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి : జీవీకే మనోహర్ రావు





లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని బిజెపి జిల్లా కార్యాలయంతో పాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యకర్తలకు, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. హర్ ఘర్ తిరంగా పిలుపుతో దేశంలో పెరుగుతున్న దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఈ వేడుకలో జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా ఉపాధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జు, పట్టణ, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గొడుగునూరి లక్ష్మిరెడ్డి

తల్లాడ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):



తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, యువత విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పిటిసి లు, సర్పంచులు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగిగా నల్లగొండ శ్రీనుకు అవార్డు



తల్లాడ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు అందించిన అవార్డుల్లో తల్లాడ తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ నల్లగొండ శ్రీను ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆయన అవార్డు స్వీకరించారు. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాల అమలులో చూపిన ప్రతిభకు గుర్తింపుగా అవార్డు లభించింది.

మిషన్ భగీరథ కార్మికులతో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కార్మికులకు 10 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం: ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

వైరా మిషన్ భగీరథ సబ్ డివిజన్‌లో యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మిషన్ భగీరథలో పనిచేస్తున్న నిరుపేద కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని మిషన్ భగీరథ కార్మికులకు 10 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తలారి రాములు, రాష్ట్ర ట్రెజరర్ దుర్గం ఖాజాపీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, యూనియన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషించాలి

జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దుతాం : సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి






కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)

కార్మిక సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం నిరంతరం ప్రాధాన్యత ఇస్తోందని సింగరేణి సీఎండీ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకంతో పాటు సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. సింగరేణి విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయని, మణుగూరు పీకే ఓసీ-2 డీప్ సైడ్ బ్లాక్‌లో 120 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బ్లాక్‌లతో సంస్థకు దీర్ఘకాలికంగా మైనింగ్ అవకాశాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగాల్లోకి కూడా సింగరేణి అడుగుపెడుతోందని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ప్రమాదాలను తగ్గించి, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం 1,200 మెగావాట్ల విద్యుత్‌ను అందిస్తున్నామని, నిర్మాణంలో ఉన్న 800 మెగావాట్ల ప్లాంట్ పూర్తయితే మొత్తం 2,000 మెగావాట్ల సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ప్రైవేట్ సంస్థలకు దీటుగా సింగరేణిని జాతీయ స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దుతామని సీఎండీ స్పష్టం చేశారు. అనంతరం ఉత్తమ అధికారులు, కార్మికులను సత్కరించగా, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి. గౌతమ్, ఇతర డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, ఉన్నతాధికారులు, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, సీఎంఓఏఐ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు పనుల్లో ఇక జాప్యం వద్దు

వచ్చే జూన్ నాటికి 3 లక్షల ఎకరాలకు సాగునీరు: మంత్రి తుమ్మల



అశ్వాపురం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):

సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం అశ్వాపురం మండలం బీజీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం పంపును ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోగా ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు పూర్తి చేసి సుమారు 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూసేకరణకు అవసరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం న్యాయంగా చెల్లిస్తుందని, రైతులు సహకరించాలని కోరారు. పైప్‌లైన్ పనులు పూర్తయిన అనంతరం భూముల్లో రైతులు తిరిగి వ్యవసాయం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నప్పుడే ఎత్తిపోసుకునేలా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన మంత్రి, భూసేకరణతో పాటు నిర్మాణ పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

తల్లాడలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు



- కేక్ కట్ చేసి,స్వీట్స్ పులిహోర పంపిణీ చేసిన నాయకులు



- పెద్ద ఎత్తున తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తల్లాడ, ఆగస్ట్ 15 (తెలంగాణ వాణి):

తల్లాడ పట్టణంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డిం వీరమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో సుమారు 500 మందికి పైగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సండ్ర వెంకటవీరయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేడుకలకు హాజరైన అభిమాన ప్రజలకు, కార్యకర్తలకు పులిహోర పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, తల్లాడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, జీవీఆర్,దగ్గుల శ్రీనివాస రెడ్డి,దగ్గుల రాజశేఖర్ రెడ్డి, కేతినేని వెంకట చలపతిరావు, కోడూరి వీర కృష్ణారావు,దిరిశాల దాసురావు,అన్నారు గూడెం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ లతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

గిరిజన సాగు భూముల హక్కుల కోసం నిరవధిక సమ్మెకు తాటి వెంకటేశ్వర్లు మద్దతు



అశ్వారావుపేట ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

అశ్వరావుపేట మండలంలో గిరిజన సాగు భూములకు పట్టా పాస్ పుస్తకాలు మంజూ రు చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారావుపేట మండలం వే దాంతపురం గ్రామంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మ ద్దతు తెలిపారు. సమ్మె శిబిరా న్ని సందర్శించిన ఆయన రైతు లతో మాట్లాడి వారి సమస్యల ను తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగాతాటి వెంకటేశ్వర్లు మా ట్లాడుతూతరతరాలుగా సాగు చేసుకుంటున్నరెవెన్యూభూములకు పట్టాహక్కుపత్రాలు, పట్టా పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. సర్వే నంబర్లు 33, 37, 38, 122లోని భూము లపై పలుమార్లుజాయింట్ సర్వే నిర్వహించినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని రైతు లు తన దృష్టికి తీసుకువచ్చార ని తెలిపారు. ముందస్తు ఎన్నికల కార ణంగా తన పదవీ కాలం ఆరు నెలల ముందే ముగిసిందని, అనంతరం వచ్చిన ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కూడా కొంతమేర పట్టా పాస్ పుస్తకాలు అందజే శారని తాటి వెంకటేశ్వర్లు తెలి పారు. "మీ భూములకు హక్కు పత్రాలు అందే వరకు మీ తర ఫునపోరాటంచేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను"అని రైతుల కు హామీ ఇచ్చారు వేదాంత పురం పరిధిలో సుమారు 426 ఎకరాల భూమిని సాగు చేస్తు న్న 150 మంది రైతులకు తక్షణ మేపట్టాహక్కుపత్రాలు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గిరిజన రైతుల సమస్య ను ప్రభుత్వం వెంటనే పరిష్క రించిఅర్హులైన ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయుకులు కాసాని చంద్రమోహన్ మాజీ జడ్పిటిసి అం కత మల్లికార్జున రావు, గొడవర్తి వెంకటేశ్వర్లు, మండల పట్టణ మాజీ అధ్యక్షులు సత్య వరపు సంపూర్ణడాక్టర్ భూక్యా ప్రసాద్, జక్కుల రాంబాబు,మోటూరి మోహన్, ఆసిఫ్, రఫీ శెట్టిపల్లి రఘురాంఆరెపల్లి గో విండ్, బొర్రా వెంకన్న, పండు గణేష్, ఆరెపల్లి రాంబాబు, తగ రం జగన్నాథం,పాలవలస జీవ న్ రావు, జై అప్పారావు, కూన సోత్ నవీన్ నాయుక్ సాధు జోస్నాబాయి రహీమ్ మునిషా బుక్కురి బుచ్చి బాబు నార్లపా టి బాబురావు,గంధం ఆనంద్, నార్లపాటి చిన్న అబ్బాయి,బాలి కిరణ్, సోమాని రాజా రమేష్, గాడిచర్ల శివ, రాయుల భారత్, విష్ణు, గంగాధర్, తగరం హరి, రాంబాబు,బజరయ్య, బోడపా టి ప్రసాదు, అఖిల్, ఆకాష్ బల రాం (ట్రైలర్)మూతయ్య, నాగ రాజు, హాసిన్, గాంధీ,ప్రవీణ్, ఆదినారాయణ,లక్షణ్, రాఘవ మరియు యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు

విద్యార్థుల ఆరోగ్యంపై ఎస్బీఐ మేనేజర్ చొరవ

రూ.26 వేలతో మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ



కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో రుద్రంపూర్ ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ బుంగ వెంకటరమణ తన సొంత ఖర్చులతో రూ.26 వేలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. రుద్రంపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువు, క్రీడల్లో రాణించగలరని అన్నారు. పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ అందించిన వెంకటరమణను ప్రధానోపాధ్యాయుడు బాలాజీ అభినందించారు. రుద్రంపూర్ సర్పంచ్ కే స్లీ హెచ్ఎం బాలాజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూర్గంపాడులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



బూర్గంపాడు, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):

బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, ఈవో రవికుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే బూర్గంపాడు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన, మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తల్లాడ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

తల్లాడ పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ వెంకటకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే 1947లో దేశానికి స్వా తం త్ర్యం లభించిందని, వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వింత.. ఒకే పువ్వుకు రెండు రంగులు

టేకులపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

టేకులపల్లి మండల కేంద్రంలో అరుదైన ద్వివర్ణ మందారం పువ్వు స్థానికులను ఆకట్టుకుంది. ధరావత్ తావుర్య నాయక్ ఇంటి ఆవరణలోని మందారం చెట్టుకు ఒకే పువ్వు సగం ఒక రంగు, మరో సగం వేరే రంగులో వికసించింది. ఈ వింతను చూసేందుకు స్థానికులు ఆసక్తిగా తరలివచ్చారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం । 16 । ఆగస్టు । 2026

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి:

ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్

టేకులపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):



టేకులపల్లి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయా లను స్ఫూర్తిగా తీసుకుని నియోజకవర్గం, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ లక్కినేని సురేందర్, సర్పంచ్ బోడ బాలు నాయక్, ఉపసర్పంచ్ అనంతుల వసంత, మాజీ ఎంపీటీసీలు జాలాది అప్పారావు, భూక్య బాలకృష్ణ, భూక్య దళసింగ్ నాయక్, మాజీ మహిళా మండల అధ్యక్షురాలు ఆమడ రేణుక నాగభూషణం తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

మల్టీపర్పస్ వర్కర్లకు రక్షణ కిట్లు పంపిణీ



టేకులపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

టేకులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బోడ బాలునాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గ్రామ ప్రజ లకు శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపు నిచ్చారు.గ్రామ పరిశుభ్రతకు సేవలందిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు సర్పంచ్ చేతుల మీదుగా రక్షణ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షుడు ఉదయ రాఘవేంద్ర



అశ్వారావుపేట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి):

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉదయ రాఘవేంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగం, మాదకద్రవ్యాల వ్యసనం వంటి సమస్యలను అధిగమించి యువతను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పెనుగొండ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నార్లపాటి సుబ్బారావు, కూన దుర్గారావు, శివశంకర్, మడకం వెంకన్నబాబు, బి. రాము, సరిదే రాజశేఖర్, ఆకుల శ్రీనివాస్, ముల్లగిరి విజయ్, నారం దిలీప్‌కుమార్, మద్దు రవికుమార్, డి. వెంకట్ ఉదయ్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

లూర్దుమాత హైస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య, ఇన్వెస్టిచర్ వేడుకలు



తల్లాడ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

తల్లాడ మండలంలోని లూర్దుమాత హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం, ఇన్వెస్టిచర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ బి. వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరస్ఫూర్తిని అలవరుచుకోవాలని సూచించారు.ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో నూతన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేశారు. విద్యార్థుల దేశభక్తి గీతాలు, సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ సత్య, హెడ్‌మిస్ట్రెస్ సిస్టర్ ప్రసన్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



జూలూరుపాడు: ఆగస్ట్ 15 (తెలంగాణ వాణి):

ఈరోజు జూలూరుపాడు మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జూలూ రుపాడు మండల ప్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు వీరు నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు కంచ పోగు నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాడు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో, ఎంపీడీవో కార్యాలయంలో, ఎంఈఓ కార్యాలయంలో, కరెంట్ ఆఫీస్‌లో, అగ్రికల్చర్ ఆఫీస్ లో, 24 గ్రామ్ పంచాయతీలలో, మరియు మండలంలో ఉన్న ఎంపీపీ ఎస్ ,యు పి ఎస్ ,జడ్పీఎస్ ఎస్ , జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మరియు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మం డల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్క రించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వీరు నాయక్ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ



హించడం జరిగింది.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్క రించి, జాతీయ గీతంతో దేశభక్తి భావాలను చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత మరియు అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు రేహన్ని , రుత్విక, జూలూరుపాడు మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి భూరం రమేష్, గౌరవ సలహాదారు బానోత్ రమేష్, గోపి నాయుడు, కోశాధికారి మంద లక్ష్మణ్, నాయి బ్రాహ్మణ సంఘ మండల అధ్యక్షుడు మాడుగుల నాగరాజు, బుచ్చిబాబు, గోపాల్, గోపాల రావు, నరేష్, కృష్ణమూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో వీరమరణం పొందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్‌కు ఘన నివాళి

అశ్వారావు పేటఅటవీశాఖ అధికారుల భారీ కొవ్వొత్తుల ర్యాలీ

ప్రకృతి రక్షణలో నవీన్ త్యాగం చిరస్మరణీయం

అటవీశాఖ అధికారులు

అశ్వారావుపేట ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

అడవినిపర్యావరణాన్ని రక్షించే పవిత్ర కర్తవ్యంలో నిమగ్నమై వీ రమరణం పొందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ త్యాగాన్ని స్మరి స్తూ అశ్వారావుపేటలో అటవీ శాఖ శ్రేణులు ఘన నివాళుల ర్పించాయి.నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ అ శ్వారావుపేట మరియు దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాల అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో అశ్వారావుపేట సర్కిల్ ప్రాం గణంలోభారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

తీరని లోటు చిరస్మరణీయ త్యాగం

అటవీ సంపదను వన్యప్రాణుల ను కాపాడే క్రమంలో గస్తీ నిర్వ హిస్తుండగావేటగాళ్లు అక్రమం గా అమర్చిన విద్యుత్ ఉచ్చుకు బలైనవీన్ ప్రాణాలుకోల్పోవడం అత్యంత బాధాకరమని అధికా రులు ఆవేదన వ్యక్తం చేశారు. నవీన్ మరణం అటవీశాఖతో పాటు సమాజానికి తీరని లో టని పేర్కొన్నారు. అడవి రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచే యకుండా కర్తవ్యాన్ని నిర్వర్తిం



చిన నవీన్ ధైర్యసాహసాలు, ఆ యన చేసిన త్యాగం ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియా డారు.అనంతరం అమరుడు నవీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌ నం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ నివాళి కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట ఫా రెస్ట్ రేంజ్ అధికారులు శ్రీనివాస రావు మురళి పాల్గొన్నారు. వారి తో పాటు ఫారెస్ట్ సెక్షన్ అధికా రులు ఎస్.మొహమ్మద్ ఫయా జ్ అహ్మద్, లక్ష్మణ్, కృష్ణమూ ర్తి, సలీం, వెంకటరమణ, నరేష్, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, సుభ ద్ర, వెంకటేశ్వర్లు,రాఘవ, వెంక య్య, నరసింహ, రాజేష్, రమే ష్, చంటి,అవినాష్, దేవిసింగ్, పవన్‌కళ్యాణ్ తదితర అటవీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని నవీన్ సేవలను స్మరించుకున్నారు.

అంబేడ్కర్ విగ్రహం కేవలం ఒక రూపం కాదు

సమానత్వానికి ప్రతీక, సామాజిక న్యాయానికి

నిలువెత్తు రూపం ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అం బేద్కర్ విగ్రహావిష్కరణ సంద ర్భంగా అశ్వారావుపేట ప్రధాన రింగ్ రోడ్ సెంటర్‌లో నిర్వహిం చిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరిం చారుఅనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఈవిగ్రహం సమాన త్వానికి ప్రతీక అని, సామాజిక న్యాయానికిచిహ్నమనిప్రతిపేద కుటుంబానికి ఆశాజ్యోతిగా మ రియు ప్రతియువకుడికి స్ఫూర్తి గా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. చిన్నతనంలో నే కుల వివక్షను ఎదుర్కొని చ దువుతో ప్రపంచాన్ని గెలిచారని కొనియాడారుపుట్టుక మన చే తిలో ఉండదు కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుందని ఆయన మనకు గొప్ప సందేశం ఇచ్చార న్నారుబాబాసాహెబ్ డాబి ఆర్ అంబేడ్కర్ బహుభాషావేత్త అ ని ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, న్యాయశాస్త్రంచరిత్ర అన్నింటి లో నిష్ణాతులని తెలిపారు. అణ గారిన వర్గాలకోసంజీవితాంతం పోరాటంచేశారనిసమాజం కో సం జీవిస్తూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. గౌరవంగా జీవించడం ప్రతి మ నిషి హక్కు అని నేర్పించారని, మన దేశానికి ఆయన అందిం చిన అత్యంత గొప్ప కానుక రా జ్యాంగం అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీ యుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించినందుకే ఆ యనను భారత ప్రజాస్వామ్య శిల్పిగా పిలుస్తామన్నారు యు వత బాబాసాహెబ్ జీవితాన్ని చదవాలనిరాజ్యాంగాన్ని తెలు సుకుని విద్యను ఆయుధంగా మార్చుకోవాలనిపిలుపుని చ్చా రుబాబాసాహెబ్ చెప్పిన మార్గం లో సామాజిక న్యాయం, సమా న అవకాశాలు,మానవ గౌరవం కోసంమనమందరంకలిసి ముం



దుకుసాగుదామనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ చై ర్ పర్సన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం అంబేద్కర్ కమిటీ సభ్యులు బూసి పాండురంగ అల్లాడి వెంకట రామారావు నూనె హనుమంతరావు ము న్సిపల్ కౌన్సిలర్లు పలు ప్రజా సంఘాల నాయకులు కార్య కర్తలు అభిమానులు తదిత రులు పాల్గొన్నారు

ఆర్టీవో కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



భద్రాచలం ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 2026 ఆగస్టు 15వ తేదీ శనివారం ఆర్టీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమని, వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమానికి డాక్టర్ వేముల కామేశ్వరరావు ,అసిస్టెంట్ ప్రొఫెసర్ ముఖ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను, భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను వివరించారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ తదితర అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. స్వాతంత్ర్యాన్ని సాధించడం ఎంత గొప్ప విషయమో, సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అంతే ముఖ్యమని డాక్టర్ వేముల కామేశ్వరరావు పేర్కొన్నారు. ప్రస్తుత తరానికి స్వాతంత్ర్య పోరాట చరిత్రను, రాజ్యాంగ విలువలను తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. యువత విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తితో ముందుకు సాగి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ప్రజాసేవ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ పార్థ్ , ఏ ఎం వి ఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్టీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

డాన్ బోస్కో స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





తల్లాడ, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

తల్లాడ మండలం పాత పినపాకలోని డాన్ బోస్కో స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్చ్‌పాస్ట్‌తో ప్రారంభమైన కార్యక్రమంలో పూర్వ విద్యార్థి డా. మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ చిత్ర పటానికి నివాళులర్పించారు. విద్యార్థులు క్రమశిక్షణ, ఐక్యత, దేశసేవా భావాలను అలవరుచుకోవాలని ఆయన సూచిం చారు. విద్యార్థుల దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రదీప్, ఫాదర్ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం హక్కే కాదు.. బాధ్యత కూడా

నాణ్యమైన విద్యే అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి పునాది: ప్రొఫెసర్ రామకృష్ణ



అశ్వారావుపేట, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

అశ్వారావుపేట నెక్ట్ జనరేషన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యం లోని కిడ్జీ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ రామకృష్ణ కొలికిపోగు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్యం కేవలం హక్కు మాత్రమే కాదని, న్యాయబద్ధమైన, ఐక్యమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. దేశ అభివృద్ధికి నాణ్యమైన విద్యే పునాది అని పేర్కొంటూ, చిన్నారుల్లో పుస్తక పఠనం, క్రమశిక్షణ, విలువ లను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల దేశభక్తి, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



టేకులపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

టేకులపల్లి తహశీల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ వీరభద్రం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో సర్వారం విద్యార్థులకు ద్వితీయ స్థానం



జూలూరుపాడు, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):

భద్రాచలం ఐటీడీఏలో ఈ నెల 13న నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏహెచ్ఎస్ పాఠశాలల క్విజ్ పోటీల్లో సర్వారం ఏహెచ్ఎస్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ చేతుల మీదుగా విద్యార్థులకు రూ.20 వేల నగదు బహు మతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు.విద్యార్థులు అంకిత్ నాయక్, సిద్ధు, జీనాయక్, వినయ్‌లను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించాలని పీవో రాహుల్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ చందన,దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్ ,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం । 16 । ఆగస్టు । 2026

పెన్షనర్ల కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



భద్రాచలం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):
భద్రాచలంలోని టీఏపీఆర్పీఏ డివిజన్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెన్షనర్లు తమ అనుభవాలను ప్రజా సంక్షేమానికి వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాధ్యక్షులుచల్లగుండ్లనాగేశ్వరావు,జిల్లాగౌరవ అధ్యక్షులుఎంవీఎస్ నారాయణ ,ప్రధాన కార్యదర్శి కేవీఎస్ఎల్పీ ప్రసాద్,కోశాధికారిడి.కృష్ణమూర్తితదితరులుపాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చర్ల, ఆగస్టు 15(తెలంగాణ వాణి):
చర్ల మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు నూప రమేష్ నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ కార్యాలయం వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నూప రమేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. వారి త్యాగాలు, అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశం కోసం పనిచేయడం, దేశాభివృద్ధికి సహకరించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు.కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం, గూనూరి రమణ, మండల ప్రధాన కార్యదర్శి బి. సందీప్, కార్యదర్శులు ముత్తవరపు శ్రీనివాస్ చారి, కుప్పా మాధవరావు, విశ్వనాథం, వెంబడి హరినాథ్, నాగయ్య, నరసింహమూర్తి, శ్రావణి, పావని తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, “భారత్ మాతా కీ జై” నినాదాలతో దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు బీజేపీ నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

లోతువాగులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గ్రామాభివృద్ధి, అటవీరెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):
లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేసి గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకుడు పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. కుల, మత, ప్రాంత, రాజకీయ భేదాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.లోతువాగులో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అటవీరెవెన్యూ భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని కోరారు. గ్రామంలో సీసీ రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల వంటి మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. నిర్మించిన ఇళ్లకు ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలు కుంజ హైమవతి, బీఆర్ఎస్ నాయకులు తాటి సునీత యాదగిరి, సీపీఐ నాయకులు రావుల నర్సయ్య, ప్రజా సంఘాల నాయకులు పల్లపు జయరాజు, తాటి రాజు, వార్డు సభ్యులు పూనెం వెంకటేశ్వర్లు, పూనెం రాములు తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.

దేశంలోనే ఉత్తమ ఐటీడీఏగా భద్రాచలం ఐటీడీఏకు జాతీయ గుర్తింపు



గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు

విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సంస్కృతి పరిరక్షణకు పెద్దపీట

ఐటీడీఏ పీవో బి. రాహుల్



భద్రాచలం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):
భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి గిరిజన వీరుల పోరాటాలను స్మరించుకున్నారు. గిరిజనుల సర్వతోముఖ అభివృద్ధే లక్ష్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, మౌలిక వసతులు, సంస్కృతి పరిరక్షణ రంగాల్లో సమగ్ర కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా ప్రణాళికలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, , వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్, మెడికల్ కిట్లు, మొబైల్ మెడికల్ టీమ్స్, బైక్ అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.గిరిజన యువతకు వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తూ స్వయం ఉపాధికి ప్రోత్సహిస్తున్నామని, మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు భద్రగిరి మార్ట్‌ను వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ట్రైబల్ మ్యూజియం, కోయ భాష పరిరక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో గిరిజన రైతులకు పలు పథకాల ద్వారా సహాయం అందిస్తున్నామని, మత్స్యకారులకు జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గిరిజన సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు భద్రాచలం ఐటీడీఏకు దేశంలోనే ఉత్తమ ఐటీడీఏగా జాతీయ స్థాయి పురస్కారం లభించడం గర్వకారణమని రాహుల్ తెలిపారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లోని పొన్నెకంటి స్వగృహంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మద్దెల శివ కుమార్, సింగర్ ఆఫ్ సింగరేణి అల్లి శంకర్ తదితరులతో కలిసి పొన్నెకంటి సంజీవరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొన్నెకంటి సంజీవరాజు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎంతోమంది మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి పోరాటం, త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా విద్య, ఉపాధి, సామాజిక సేవ రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భద్రాద్రి కొత్తగూడెంజిల్లా స్థాయిలో ఆర్టీఐ మానిటరింగ్ మెంబర్స్ వ్యవస్థను పునరుద్ధరణతో పాటుగా, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఆర్టీఐ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, వ్యక్తిగత కక్షలు, స్వార్థపూరిత పిటిషన్ ల వల్ల ప్రజలకు సమాచార హక్కు చట్టంపై తప్పుడు అభిప్రాయం ఉందన్న ఆయన జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి దిశా నిర్దేశంలో సమాచార హక్కు చట్టంపై విస్తృత అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని,ప్రస్తుతం సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో చాలామంది తమ హక్కును సమర్థవంతంగా వినియోగించుకోలేకపోతున్నారని, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆర్టీఐ చట్టం ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో మద్దెల శివకుమార్, జయకుమారి, సమత, వర్షిత, అల్లి శంకర్, కల వల రామదాసు, కృష్ణస్వామి, మునీల, కొచర్ల కమలారాణి, భోగ లక్ష్మీ, కృష్ణవేణి, సరస్వతి, ఆశ పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



ఏఎంసి చైర్మన్ లాల్ సింగ్ నాయక్ మార్కెట్ యార్డ్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన

అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్

కొత్తగూడెం ఆగస్టు 15 (తెలంగాణ వాణి)
రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రైతును రాజును చేయాలని వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందని కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్ నాయక్ అన్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా లక్ష్మీదేవిపల్లి లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2023 డిసెంబర్ నుంచి ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతోందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం ఎవరు పనిచేస్తున్నారు? ఎవరు ప్రజల పక్షాన నిలుస్తున్నారు? అనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వానికే ప్రజల మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ భూక్యా జనార్దన్, డైరెక్టర్లు, వాడే లక్ష్మి, భూక్యా నాగేశ్వరావు, సపవట్ రవి, అజ్మీరా అమ్మ, మాలోత్ అశోక్ బాబు, తేజవత్ శివ, తేజవత్ రవి కుమార్, డిఎంఓ అబ్దుల్ అలీమ్, సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ హిమాయత్ హుస్సేన్, మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏకబిల్వ మహాపూజ.. స్వాతంత్ర్య వేడుకల్లో మోహన్‌రావు పాటిల్

నిర్మల్ – భైంసా: ఆగస్టు 15(తెలంగాణ వాణి ప్రతినిధి)
శ్రావణమాసాన్ని పురస్కరించుకుని భైంసా పట్టణంలోని గుజ్రిగల్లిలోని శ్రీ రాఘవేంద్ర నిలయంలో రాకేష్‌ప్రణతి దంపతుల ఆధ్వర్యంలో మహాశివలింగానికి 1.25 లక్షల ఏకబిల్వాలతో మహాపూజ నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పాటిల్ దంపతులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో



వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం భైంసా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మోహన్‌రావు పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వందేమాతరం, జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు.దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ప్రజా ట్రస్ట్ సభ్యులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు,పత్రికా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చర్లలో ఘనంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు



చర్ల, ఆగస్టు 15 (తెలంగాణ వాణి):
చర్ల బీఆర్ఎస్ మండల కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గోరింట్ల వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్‌లో జెండా ఆవిష్కరణ, అంబేద్కర్ విగ్రహానికి, కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చర్ల, ఆగస్టు 15(తెలంగాణ వాణి):
చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండెపూడి భాస్కర్ రావు, ఆవుల పుల్లారావు, మెడబట్టిన వాసు, బండి వేణు, కర్నాటి భాస్కర్ రావు, కజ్జం భాస్కర్, తాండవ రాయుడు, మాజీ ఎంపీటీసీ మడకం పద్మజ, ఎస్టీ సెల్ నాయకులు తాటి రామకృష్ణ, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రపతి పోలీస్ మెడల్ గ్రహీత అదనపు డీసీపీ పి.వెంకట రమణకు సీపీ గౌస్ ఆలం అభినందనలు



కరీంనగర్:ఆగస్టు 15 (తెలంగాణ వాణి)
రాష్ట్ర పతి పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్‌కు ఎంపికైన కరీంనగర్ కమిష నరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) పి.వెంకట రమణ ను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శనివారం ఘనంగా సన్మానించి అభినందిం చారు.పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా అంకిత భావంతో,సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించినందుకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం గర్వకారణమని సీపీ పేర్కొన్నారు.భవిష్యత్తు లోనూ ఇదే స్ఫూర్తితో సేవ లందించాలని ఆకాంక్షించా రు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ వెంకట రమణకు కమిషనరేట్ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

బాల రక్ష భవన్‌లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం ఆగస్టు 15 (తెలంగాణ వాణి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్ & చైల్డ్ వేల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బాల రక్ష భవన్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మహమ్మద్ సాదిక్ పాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిపివో హరి కుమారి, పివోఐసి వినోద్ యదవ్, ఛైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ బానోత్ సందీప్, ఈసంపల్లి నాగరాజు, భారతి, కళ్యాణి, లత, లలితా, సారిక, బాలరాజు, త్రివేణి, రంజీత్, తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవి



వనపర్తి : ఆగష్టు15, (తెలంగాణ వాణి ప్రతినిధి)
వనపర్తి జిల్లా వనపర్తి మండలం కదుకుంట్ల గ్రామంలో 80వ స్వతంత్ర దినోత్సవం సం దర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసిన మాజీ సర్పంచ్ సుధా కరాచారి, సర్పంచ్ తిరుపతయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామస్తులు వార్డు మెం బర్లు ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో, ప్రజల ఆరోగ్య రక్షణలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవి. వారి నిరంతర శ్రమను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. వివిధ సందర్భాల్లో వీరికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం సమాజంలో వారి పట్ల గౌరవాన్ని పెంచుతుంది. తెల్లవారుజాము నుంచే సమాజం కోసం కష్టపడే వారి శ్రమను గుర్తించడం. ఆత్మస్థైర్యం పెంపొందించడం, సమాజంలో తమకు దక్కిన గౌరవం వారిలో పని పట్ల మరింత ఉత్సాహాన్ని నింపుతుంది.పారిశుధ్య కార్మికులు సమాజానికి ప్రత్యక్ష దైవాలతో సమానం.వారు ఒకరోజు పని ఆపితే నగరం లేదా గ్రామం అస్తవ్యస్తంగా మారుతుంది. కేవలం పండుగల రోజే కాకుండా, నిత్యం వారి పట్ల మర్యాదతో ప్రవర్తించాలి అన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు వితరణ

గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఫిల్టర్ వాటర్ ప్యూరిఫైయర్



వనపర్తి : ఆగష్టు 15, (తెలంగాణ వాణి ప్రతినిధి):
వనపర్తి మండలంలోని కదుకుంట్ల గ్రామ నివాసి అయినా కీర్తిశేషులు ముసిలి కొండన్న వారి భార్య ముసిలి శంకరమ్మ జ్ఞాపకార్థం. వారి కుమారుడు ముసలి. బాలరాజు కదుకుంట్ల గ్రామం లోని 2025 .2026 ప్రభుత్వ పాఠశాల బ్యాచ్ పదవ తరగతి పాస్ అయినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మొదటి ర్యాంకు వచ్చినటువంటి విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఐదుగురికి 2000 రూపాయలు చొప్పున, మిగతా 21 విద్యార్థులకు 1500 చొప్పున మొత్తం 41,500 రూపాయలు విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కదుకుంట్ల గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఫిల్టర్. వాటర్ ప్యూరిఫైయర్ 12,500 రూపాయలు ప్యూరిఫైయర్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి. తిరుపతయ్య, ఉపసర్పంచ్ భారత్ సాగర్, మాజీ సర్పంచులు వడ్ల సుధాకర్, వారాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు వారికి వారి కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు.

పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వనపర్తి : ఆగష్టు 15, (తెలంగాణ వాణి ప్రతినిధి)
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేటి 80వ.స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లతా, గంగాధర్ అంజనీ మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి వందనం సమర్పించి, జాతీయ జెం డాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు,విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.తదనంతరం విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా ఉపన్యాస, నృత్య ప్రదర్శన, దేశభక్తి గీతాలు నిర్వహించారు. చిన్నారి విద్యార్థులకు మహనీయుల వేషధారణలు వేయించారు. అలాగే పాఠశాలలోని స్కౌట్స్ గైడ్స్ విద్యార్థుల చేత పరేడ్ చేయించి,స్వాతంత్ర్య సమరయోధులకు వందనం సమర్పించారు.అలాగే యూనిట్ టెస్ట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదే శానికి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి ప్రయత్నం చేసిన మహనీ యులు ఎందరో ఉన్నారు. ఆ త్యాగధనులను స్మరించు కుంటూ, వారందరికీ జోహార్లు తెలియజేద్దాం. భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ భారతీయులను బానిసలుగా చూశారు. అలాంటి బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం ఈ మన స్వాతంత్ర్య దినోత్సవం.మన పాఠశాలలో గత సంవ త్సరంలో జిల్లా ఉత్తమ మార్కులు వచ్చాయని,ఇప్పుడు కూడా మంచి మార్కులు వచ్చేలా విద్యార్థులు చదవాలని, రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా మార్కులు ఉండాలని, దానికి విద్యార్థులందరూ ప్రయత్నం చేయాలని వారు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం,అమర వీరుల త్యాగ ఫలం ఈ స్వాతంత్ర్యం అని తెలియజేస్తూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

సైనికుడి చేతుల మీదుగా త్రివర్ణ పతాకం



కొత్తగూడెం విలేకరుల వినూత్న సెల్యూట్.. వీఐపీ సంస్కృతికి భిన్నంగా దేశ రక్షకుడికి గౌరవం





కొత్తగూడెం, ఆగస్టు 15 (తెలంగాణ వాణి)
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కొత్తగూడెం ప్రెస్‌క్లబ్ విలేకరులు వినూత్న సందేశాన్ని చాటిచెప్పారు. వీఐపీ సంస్కృతికి భిన్నంగా దేశ రక్షణ కోసం సేవలందించిన మాజీ సైనికుడిని గౌరవిస్తూ ఆయన చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శనివారం కొత్తగూడెం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రిటైర్డ్ ఆర్మీ అధికారి, మెరైన్ కమాండ్ ఫోర్స్‌కు చెందిన కొత్తగూడెం బిడ్డ వేముల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.పలు కీలక సైనిక ఆపరేషన్లలో సేవలందించడంతో పాటు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తిగత బృందంలో పనిచేసిన సతీష్ కుమార్‌ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. మెరైన్ కమాండ్ ఫోర్స్‌లో తెలంగాణ నుంచి నలుగురు సేవలందించగా, కొత్తగూడెం ప్రాంతం నుంచి ఏకైక వ్యక్తిగా సతీష్ కుమార్ ఉండటం జిల్లాకు గర్వకారణమని విలేకరులు పేర్కొన్నారు.

సైనికుడి చేతిలో జెండా.. బలమైన సందేశం

సాధారణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వీఐపీలకు ప్రాధాన్యం ఇవ్వడం ఆనవాయితీగా ఉంటుంది. అయితే కొత్తగూడెం విలేకరులు అందుకు భిన్నంగా దేశం కోసం జీవితంలో కీలకమైన సంవత్సరాలను అంకితం చేసిన సైనికుడికి గౌరవం ఇవ్వాలని నిర్ణయించారు. సైనికుడి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేయించడం ద్వారా దేశ రక్షణలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించిందని, స్వాతంత్ర్యం అనంతరం దేశ సరిహద్దులను కాపాడేందుకు సైనికులు నిరంతరం సేవలందిస్తున్నారని విలేకరులు పేర్కొన్నారు. దేశ రక్షకుడి చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేయించడం ద్వారా యువతలో దేశభక్తి, సైనికుల పట్ల గౌరవభావం పెంపొందించాలనే సందేశాన్ని చాటిచెప్పారు.ఈ సందర్భంగా జాతీయ గీతాలాపన నిర్వహించి దేశ రక్షణలో సేవలందించిన సైనికులకు, అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దేశభక్తి, ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజం పట్ల మీడియా బాధ్యత వంటి అంశాలపై విలేకరులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు మోటమర్రి రామకృష్ణ, లోగాని శ్రీనివాస్, వెలుగు స్టాఫ్ రిపోర్టర్ పోతు రాజేందర్, సాక్షి స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ గోవింద్, జనం సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఇమంది ఉదయ్ కుమార్, తెలంగాణ వాణి స్టాఫ్ రిపోర్టర్ అష్టల్ పఠాన్, విలేకరులు ఎర్ర ఈశ్వర్, జునుమాల రమేష్, కృష్ణారావు, కలాం, కృష్ణంరాజు, రేష్వంత్ పండుగ, రామకృష్ణ, దశరథ్ రజువా, ప్రభాకర్ రెడ్డి, రాజేష్, హుస్సేన్, చాంద్, లింగయ్య, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తెల్లాపూర్ ఆగస్టు 15 (తెలంగాణ వాణి ప్రతినిధి)
తెల్లాపూర్‌లోని పి యమ్ శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెండా వందనం నిర్వహించారు. ఈ వేడుకల్లో తెల్లాపూర్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకులు విద్యార్థు లకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ భక్తి, జాతీయ సమైక్యతపై సందేశాన్ని అందించారు.ఈ సం దర్భంగా హెడ్‌మాస్టర్ టి. భాస్కర్ పాఠశాల సాధించిన పలు విజయాలను గుర్తుచేస్తూ, విద్యార్థులు విద్యతో పాటు క్రమ శిక్షణ, విలువలు, దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచిం చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, వేడుకల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

చిన్నారుల కోసం తల సేమియా రక్తదాన శిబిరం



నకిరేకల్ : ఆగస్టు 15 (తెలంగాణ వాణి)
నకిరేకల్ పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తల సేమియా చిన్నారుల కోసం నవ్య చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంగాల నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, స్వచ్ఛందంగా పాల్గొన్న రక్తదాతలను అభినందించి, తల సేమియా పిల్లలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

నిస్వార్థ సేవకు గుర్తింపు సత్కారం



వనపర్తి : ఆగష్టు 15, (తెలంగాణ వాణి ప్రతినిధి)
నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాలలో సామాజిక బాధ్యతతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ అత్యవసర సమ యాల్లో బాధితులకు రక్తం అందించడం, అన్నదానం, స్వచ్ఛ భారత్,మొక్కల పెంపకం,సమాజంలోని ప్రజలను చెడు వ్యసనా లకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం, రోడ్డు భద్రత వారోత్సవాలు తదితర సేవా కార్యక్రమా లను గుర్తించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,తెలంగాణ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం శనివారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది.